అవు. వం8 వ

Slno

Ac. no

పిఠాస్రవ 6ము

పాంఠస్రవాం

757

6898

శ్రీమత్.

పరమహంసపరివ్రాజకాచార్య శ్రీశంకరభగవ

త్పాదులవారిచేతఁబ్రోక్తమయిన

యీహరిమీళేస్తవమను

వాడుకగల హరిస్తవము-

ప్రతిపదటీకాసహితముగ

కృత్తివెంటి కామేశ్వరదీక్షితులవారిచేఁ

బ్రకటింపఁబడియె-

కేశవరాజు అండ్ కంపినీవారి ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె-

మచిలీబందరు-

౧౮౭౨ సం॥ మార్చి నెల-

దీనివెల ౪ అణాలు-

ప్రార్థన.

---

౧. ప్రస్తుతమందు మనవారు ప్రాయికముగ విషయాభిలాషమునే ప్రధానముగ నెంచి తమకాలమంతయు నందునకే యుపయోగపఱుచుచుని జన్మానంతరమున రాఁబోవు స్థితి కెంతమాత్ర మాలోచింపకయుఁ బ్రయత్నము సేయకయు నుండుట యెల్లవారికిఁ బ్రసిద్ధమేకదా! తాత్కాలికభోగములనే ప్రధానముగ నెంచి వేసవికాలమున రాఁబోవు క్షామబాధకుఁ దగు ప్రయత్నములు సేయనియడవి మనుష్యులు, మృగములు, పక్షులునువలె మనమును జన్మాంతరవిషయమైన ప్రయత్నములు లేనియెడ వానివలెనే యాయాసము నొంపుట నూహింపవలసియుండును గదా. జగత్ప్రవృత్తి, జీవుని శక్తి కిమించినదగుటవలన జీవునికంటె నన్యుఁడైన సర్వశక్తుఁడగు నొకనివలన నగుచున్నదని యూహింపఁదగియున్నది అట్టియీశ్వరుని చేఁ బొందఁబడిన విషయ భోగములననుభవించుచు నాతని సేవయు స్మృతియు లేనిచో, జీతము గొనుచుఁ బ్రభుసేవయు విశ్వాసమును లేని మనుజులు కృతఘ్నులనఁబడుదురో యట్లు మనమునూహింపఁబడవచ్చును కాఁబట్టి సర్వజ్ఞుఁడును సర్వేశ్వరుఁడును సర్వగతుఁడును సర్వస్వరూపుఁడును సర్వాన్తర్యామియు సర్వసేవ్యుఁడునైన భగవంతుని నిత్యము సేవించుటకంటెను స్మరించుటకంటెను విశేషకార్యమేమున్నది. అట్టి భగవత్స్మృతిలేక విషయాశ ముఖ్యముగ నెంచు పురుషునకును పశుపక్ష్యాదులకును విశేషభేదమేమియు నుండునా వానియందుఁ గొన్ని ధర్మములు నియతములై యున్నవి. వీరియందవియు నియతములుగ లేవు.

౨. పరమార్థము విచారింతమను తాత్పర్యముగల పురుషులలోఁ గొందఱకుఁ జిన్నతనమునుండి స్వభాషాపరిశ్రమమును స్వమతజ్ఞానమును లేక యితరభాషాపరిశ్రమము నితర మతబోధనమును మెండగుటవలనఁ దమకభ్యస్తమైన పరమతము నెల్లపుడు విచారించుటచే స్వమతమందు సంశయముగలిగియుక్తులన్నియు స్వమతవిరోధములుగనే యూహించుచున్నారు. (మూషాసిక్తంయథాతామ్రం తన్నిభంజాయతేతథా రూపాదీన్వ్యాప్నువచ్చిత్తంతన్నిభందృశ్యతే(ధ్రువం) అనునటుల యంతఃకరణము పరిశుద్ధ

మైనను దానికినభ్యాసవిశేషముచేఁ దదనురూపమైన నిశ్చయమును బొంది యు
క్తియభిమానము గలిగియుండుట స్వాభావికమైయున్నది. కాఁబట్టి, అభ్యాస
ము ముఖ్యమయినది. మొదట సర్వశాస్త్రము నభ్యసించి తరువాతనం
[illegible] యుక్తియుక్తమైన శాస్త్రమునొకదానినభ్యసించి యందుఁ బ్రవర్తించి
[illegible] యుక్తిశాస్త్రమును బ్రకటించి దాని నిబంధనములను జూపి
యితరులకు బోధించి ప్రవర్తింపఁజేయుట తప్పగాక విచారములేక యా యు
న్నది. [illegible] మత మొక దాని శ్రేష్ఠతను యుక్తిచే నిరూపింపక సంసర్గవశ
ముచే [illegible] దానియందుఁ బ్రవర్తించుటచేతను దానివిషయమై భాషిం
చుటచేతను దానివలన ఫలమునొందు నితరులకేమి మేలు సేయు, బాగు బాగు. అ
ట్టివారు (ఒలుగఁ జెట్టుకొని గ్రాగకుండఁ జేసెఁగంచరి) అనునట్లు సర్వశాస్త్రజ్ఞా
నములేక సంశయాత్మకులగువారికిఁ బిదప మతి నశింపవలయువారలగుదురు (అజ్ఞ
శ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి) యనుశ్లోకము సార్థక మగును గదా.

౩. కాఁబట్టి గ పైరాలో చెప్పినట్లజ్ఞానమును రెండవదానిలోఁ జెప్పి
నవిపరీతజ్ఞానమును నివర్తింపఁజేయునది శాస్త్రజ్ఞానము. అట్టి మొదట సర్వ
శాస్త్రజ్ఞానమైయుండవలసినది గనుక నిప్పుడు క్షీణించుచున్న హిందూమత
శాస్త్రములను బాగు కరఁ దెచ్చుటకునకు ముఖ్యమయిన పని. అందునకుఁ బ్రస్తు
తము పుస్తకసామగ్రియు దానిఁ జక్కఁగఁ జెప్పువారును, సులభము కావుటయు
పూర్వమంతవించియున్నది. ఇఁకముందిట్టివన్ను రూపమాయు ననుటకు సంశ
యము లేనుగానఁ బుస్తకములనచ్చు వేయించుటయును బిమ్మట వానికి నర్థము
లను వివరించి ప్రకటించుటయును ముఖ్యకార్యమనియెంచి! ఈకార్యసిద్ధికిఁ గా
నుష్ఠింపు సర్వవేదాంతసారభూతమైన శ్రీహంసస్తోత్రమును బ్రకటించి
నారము.

౪. ఇవి [illegible] పూర్వగుటవలనను [illegible] గాలా స్థాపనము [illegible]
గుణములను సంస్కారములయినట్టి [illegible] సంపాదించు
[illegible] దము. [illegible] గు [illegible] సుకీ
[illegible]. [illegible] మానము గల [illegible] కములను గాని [illegible]
[illegible] ములను [illegible] యులగుదురనిన [illegible] దము.

శ్రీ స్వాములవారిసహాయము.

శ్రీ హరిమీళేస్తవప్రారంభః

శ్లోకః ॥ వాసుదేవాయహరయే। కృష్ణాయక్లేశనాశినే। నమః
స్వబుద్ధిగమ్యాయబుద్ధివృత్తిప్రదాయినే ॥

అర్థము ॥ వాసుదేవాయ। సకలవస్తువులయందు। పూర్ణుడై వ్యాపించి ఆ వస్తువులకు ఆధారమయ్యుండునట్టియు। కృష్ణాయ సచ్చిదానందస్వరూపుడై యుండునట్టియు। క్లేశనాశినే। క్లేశ। జననమరణరూపమైనదుఃఖమును। నాశినే। నశింపజేయునట్టియు। బుద్ధివృత్తిప్రదాయినే। బుద్ధి। బుద్ధికి। వృత్తి। వ్యాపారములను। ప్రదాయినే। ఇచ్చునట్టియు। బుద్ధిగమ్యాయ। పరిశుద్ధమైనబుద్ధిచేతను పొందతగినట్టి। హరయే। అజ్ఞానమును అజ్ఞానమువల్ల కలిగిన దేహాభిమానము మొదలైనవానిని నశింపజేసి స్వరూపప్రకటనచేసెడు పరబ్రహ్మకొరకు। నమః। నమస్కారము ॥

శ్లోకః ॥ శంకరంశంకరాచార్యం। కేశవంబాదరాయణం।
సూత్రభాష్యకృతౌవందేభగవంతౌపునఃపునః ॥

అర్థము ॥ శంకరం। ఈశ్వరస్వరూపమయినట్టి। శంకరాచార్యం। శం। సౌఖ్యమును। కరం। చేయునట్టి। ఆచార్యం। శ్రీభగవత్పాదాచార్యులను। కేశవం। త్రిమూర్త్యాత్మకమయిన శ్రీమహావిష్ణుస్వరూపమయిన। బాదరాయణం। వేదవ్యాసులను। భగవంతౌ। షడ్గుణైశ్వర్యసంపన్నులయిన। సూత్రభాష్యకృతౌ। సూత్ర। బ్రహ్మస్వరూపమునుసూచింపజేయు బ్రహ్మసూత్రములను। భాష్య। ఆ బ్రహ్మసూత్రములకు భాష్యమును। కృతౌ। చేసినట్టి వీరిద్దఱను। పునఃపునః। మఱీమఱీ। వందే। నమస్కరించుచున్నాను ॥

శ్లోకః ॥ స్తోష్యేభక్త్యావిష్ణుమనాదింజగదాదిం । యస్మి
న్నేతత్సంసృతిచక్రంభ్రమతీత్థం । యస్మిన్దృష్టేనశ్యతిత
త్సంసృతిచక్రంతంసంసారధ్వాంతవినాశంహరిమీళే ॥ ౧.

అర్థము ॥ విష్ణుం। సర్వవ్యాపకమైనబ్రహ్మను। ఇత్థం। సగుణనిర్గుణస్వరూపముగా। స్తోష్యే। స్తుతిచేసెదను। అనిప్రతిజ్ఞ। జగదాదిం। జగత్। ఆకాశాదిప్రపంచములకు। ఆదిం। మూలకారణమైయుండునట్టియు। అనాదిం। తనకు కారణములేనట్టియు। యస్మిన్। ఏబ్రహ్మయందు। ఏతత్। ఈ। సంసృతిచక్రం। సంసృతి। సంసారమనెడు। చక్రం। బండి। భ్రమతి। తిరుగుచున్నదో। యస్మిన్। ఏబ్రహ్మను। దృష్టేసతి। సాక్షాత్కారముగాచూడబడుచుండగా। తత్। ఆసంసృతిచక్రం। సంసారచక్రము। నశ్యతి। నశించుచున్నదో। సంసారధ్వాంతవినాశం। సంసార। జననమరణాదులనెడు। ధ్వాంత। తమోరూపమయినఅజ్ఞానము। వినాశం। నశింపజేయునట్టి। తంహరిం। ఆశ్రీహరిని। భక్త్యా। భక్తితోడను। ఈళే। స్తుతిచేయుచున్నాను॥

శ్లోకః ॥ యస్యైకాంశాదిత్థమశేషంజగదేతత్ప్రాదుర్భూ
తంయేనపినద్ధంపునరిత్థం। యేనవ్యాప్తంయేనవిబుద్ధంసుఖదుః
ఖైస్తంసంసారధ్వాంత .... ౨.

అర్థము ॥ యస్య। ఏపరమాత్మయొక్క। ఏకాంశాత్। ఒకఅంశమువల్లను। ఇత్థం। భోక్తృభోగ్యస్వరూపమయిన। ఏతత్। ఈఅనుభవింపబడుచునుండు। అశేషంజగత్। సమస్తప్రపంచము। ప్రాదుర్భూతం। ఉత్పన్నమాయెనో। పునః। అటువెనుకను। యేన। ఏపరమాత్మచేతను। ఏతత్। ఈప్రపంచము। ఇత్థం। వర్ణాశ్రమాదిభేదములచేతను। పినద్ధం। దృఢముగాకట్టబడెనో। యేన। ఏశ్రీహరిచేతను। వ్యాప్తం। ఆకాశముచేతనువలెనేవ్యాపింపబడెనో। సుఖదుఃఖైః। సుఖదుఃఖములతోగూడ। విబుద్ధం। ప్రకాశింపబడెనో। సంసార. మొదటిశ్లోకమువలె.

శ్లోకః ॥ సర్వజ్ఞోయోయశ్చహిసర్వః। సకలోయోయశ్చానం
దోనంతగుణోయోగుణధామాయశ్చావ్యక్తోవ్యస్తసమస్తఃస
దసద్యస్తంసంసార .... ౩.

అర్థము ॥ యః। ఏ ఆత్మ। సర్వజ్ఞః సకలము తెలిసినవాడో। యశ్చహి। ఎవడయి తె। సర్వః। సకలస్వరూపుడో। యః। ఎవడు। సకలః। ప్రకృతిపురుషస్వరూపుడో యశ్చ। ఎవడైతె। ఆనందః। నిరంతరానందస్వరూపుడో। యః। ఎవడు। అనంత గుణః। అనంత। అపరిమితములైన। గుణః। సర్వజ్ఞత్వము మొదలయినగుణము లుగలవాడో। గుణధామ। గుణ। మాయయొక్క సత్వగుణమె। ధామ। ఆశ్రయ ముగాగలవాడో। యశ్చ। ఎవడైతె। అవ్యక్తః। ఇంద్రియములవల్ల గ్రహింపబ డనివాడో। వ్యస్తసమస్తః। వ్యస్త। భోక్తృభోగ్యరూపుడును। సమస్తః। సర్వ స్వరూపుడునో। యః। ఎవడు। సత్। వ్యవహారయోగ్యమయిన ప్రపంచస్వరూ పుడును। అసత్। శబ్దప్రవృత్తికియోగ్యమైనశశశృంగాదిరూపుడో। సంసార.

శ్లోకః ॥ యస్మాదన్యానాస్త్యపినైవంపరమార్థందృశ్యాద
న్యోనిర్విషయజ్ఞానమయత్వాత్। జ్ఞాతృజ్ఞానజ్ఞేయవిహీనోపి
సదాజ్ఞస్తంసంసారధ్వాంతవినాశంహరిమీళే ॥ ... ౪.

అర్థము ॥ యస్మాత్। ఏ సచ్చిదానందరూపుడయిన శ్రీవిష్ణువుకంటె। అన్యాత్ భిన్నమయినదిపరమాణువైనను। నాస్తి। లేదో। ఏవమపి। ఏ ఆకాశాది ప్రపంచ రూపముగా ఉంటయు। నపరమార్థం। నిజముకాదో। నిర్విషయజ్ఞానమయ త్వాత్। నిర్విషయ। విషయాపేక్షలేని। జ్ఞానమయత్వాత్। జ్ఞానస్వరూపుడౌ టవల్ల। దృశ్యాత్। కనుపడువిషయములకంటె। అన్యః। వేరైనవాడో। జ్ఞాతృజ్ఞా నజ్ఞేయవిహీనోపి। జ్ఞాతృ। విషయములను దెలుసుకొనువాడు। జ్ఞాన। విషయ జ్ఞానము। జ్ఞేయ। తెలియబడువిషయము। విహీనోపి। ఈసంబంధములు లేని వాడైనను। సదాజ్ఞః। ఎప్పటికిని జ్ఞానస్వరూపుడో। సంసారకర్తృత్వభోక్తృత్వ రూపములున్న। ధ్వాంత। తమోరూపమయిన అజ్ఞానమును। వినాశం। నశింపజే

శేటట్టువంటి తంహరిం। ఆశ్రీహరిని ఈళే। స్తుతిచేస్తున్నాను ॥

శ్లోకః ॥ ప్రాణానాయమ్యోమితిచిత్తంహృదిరుద్ధ్వానృ
త్స్మృత్వాతత్పునరత్రైవవిలాప్యక్షీణేచిత్తే భాదృశిరస్మీతియ
దుయంతంసంసారధ్వాంతం ॥........................ ౫.

అర్థము ॥ ప్రాణాన్। వాక్కు మొదలయినయింద్రియములను। ఆయమ్య। ని గ్రహించి। ఓంమితి। ప్రణవజపముచేయుచున్నవారలై। చిత్తం। అంతఃకరణ మును। హృది। హృదయాకాశరూపమైనబ్రహ్మమందు। రుద్ధ్వా। స్థిరముగా నిలిపి। అన్యత్। రూపరసాదులను। నస్మృత్వా। స్మరింపకయె। పునః। ఆవెను కను। తత్। ఆఅంతఃకరణమును। అత్రైవ। ఆహృదయాకాశమైనబ్రహ్మము నందు। విలాప్య। ఆబ్రహ్మమేతానుఅనిలయింపచేసి। చిత్తే। ఆఅంతఃకరణ ము। క్షీణేసతి। వ్యాపారములనువిడిచిలయించియుండగా। భాదృశిః। స్వప్ర కాశరూపుడను। అస్మి అయితిని। ఇతి। ఇట్లని। యం। ఏవిష్ణువును। విదుః। తెలిసి కొందురో ॥ సంసార.

శ్లోకః ॥ ఆచార్యేభ్యోలబ్ధసుసూక్ష్మాచ్యుతతత్త్వావైరాగ్యే
ణాభ్యాసబలాచ్చైవ। ద్రఢిమ్నాభక్త్యైకాగ్ర్యధ్యానపరా
యంవిదురీశంతంసంసారధ్వాంత.................. ౬.

అర్థము ॥ ఆచార్యేభ్యః। ఆత్మజ్ఞులైన। గురువులవల్లను। లబ్ధసుసూక్ష్మాచ్యుతత త్త్వాః। లబ్ధ। పొందబడినట్టు। సుసూక్ష్మ। మిక్కిలీసూక్ష్మమైన। అచ్యుత నాశములేని। శ్రీవిష్ణువుయొక్క। తత్త్వాః। నిజముకలిగినట్టి పురుషులు। వైరాగ్యేణ। విషయ విరక్తిచేతను। అభ్యాసబలాచ్చైవ। అభ్యాస। ఆశ్రీగురుప్రాప్తమైనవాక్యా ర్థచింతనచేతగలిగిన। బలాచ్చైవ। మననమువలనను। ద్రఢిమ్నా। దృఢమైన। భక్త్యా। అహం। బ్రహ్మాస్మి అనియేకాత్మకభజనముచేతను। ఏకాగ్ర్యధ్యానప రాః। ఏకాగ్ర। ప్రత్యగభిన్నమైనట్టు। బ్రహ్మాత్మైక్యాదివిషయమైన। ధ్యాన

ధ్యానమందు। పరాత్మనంతః। నిష్కళపారగుడు। యం। ఈశం। ఏ శ్రీహరిని। వి
దుః। తాను నేనుఅని తెలుసుకొనుచున్నారో ॥ సంసార.

శ్లోకః ॥ యంబ్రహ్మాఖ్యందేవమనన్యంపరిపూర్ణం । హృ
త్స్థంభక్తైర్లభ్యమజంసూక్ష్మమతర్క్యం । ధ్యాత్వాత్మస్థం
బ్రహ్మవిదోయం। విదురీశంతంసంసారధ్వాం॥..... ౭.

అర్థము ॥ దేవం। స్వప్రకాశుడైనట్టియు। అనన్యం। వస్త్వంతరశూన్యమయి
నట్టియు । పరిపూర్ణం। అన్నిదేశములయందును అన్నికాలముల
యందునుఅంతటనుపూర్ణమైనిండియుండు। బ్రహ్మాఖ్యం। బ్రహ్మమనిపేరుగ
లిగినట్టియు। భక్తైః। నిరంతరశ్రవణాదులచేత దనుభజనచేయుపురుషులచేత
సులభ్యం। పొందతగునట్టియు । అజం। జన్మరహితమైనట్టియు। సూక్ష్మం। మి
క్కిలిసూక్ష్మమైనట్టియు। అతర్క్యం। శుష్కతర్కాదులవలన పొందకూడన
ట్టియు। ఆత్మస్థం। ఆత్మ। కార్యకారణసంఘాతమైనదేహమందు। స్థం। జీవరూ
పముగాప్రవేశించియుండు। యం। ఏవిష్ణువును। ధ్యాత్వా। ధ్యానముచేసి। బ్ర
హ్మవిదః। బ్రహ్మవేత్తలై। హృత్స్థం। సకలమైనజంతువులయొక్క హృదయ
మందుప్రేరేపకుడైయుండు। యం। ఈశం। ఏ ఈశ్వరుని। విదుః। తాను నేనుఅని
తెలిసికొనుచున్నారో॥ సంసార.

శ్లోకః ॥ మాత్రాతీతంస్వాత్మవికాసాత్మవిబోధం । జ్ఞేయా
తీతంజ్ఞానమయంహృద్యుపలభ్య। భావగ్రాహ్యానందమనన్యం
చవిదుర్యంతంసారధ్వాంత ॥.................. ౮.

అర్థము ॥ మాత్రాతీతం। మాత్రా। చక్షురాదీంద్రియములవల్ల। అతీతం।
గ్రహింపబడనట్టియు। స్వాత్మవికాసాత్మవిబోధం। స్వ। జీవుడైనతనయొక్క।
ఆత్మ। స్వరూపమువల్ల గలిగిన। వికాస। ప్రకాశముగలిగినట్టియు। ఆత్మ। అంతః
కరణమందు। విబోధం। విశేషమయినజ్ఞానముగలిగినట్టియు। జ్ఞేయాతీతం। జ్ఞే
యా। విషయపదార్థములను। అతీతం। అతిక్రమించియుండు। జ్ఞానమయం।

జ్ఞానస్వరూపమైనట్టి పదార్థమును హృదిబుద్ధియందు [illegible] పొంది. భావగ్రాహ్యసందం। భావ। భావరూపముగా। గ్రాహ్య। గ్రహింపదగినట్టి। ఆనందం। ఆనందస్వరూపుడైనట్టియు। అనన్యం। వేరులేనట్టియు। యం। తత్పదార్థమునైన శ్రీహరిని। విమలమ ముముక్షువులైనవారలు తెలిసికొనుచున్నారో ॥ సంసార.

> శ్లోకః ॥ యస్యాద్వేద్యం వస్తుసతత్త్వం విషయాఖ్యం। తత్త్వబ్రహ్మైవేతి విదిత్వా తదహంచ। ధ్యాయంత్యేవం। యం। సనకాద్యాముసయోజం। తంసంసార ॥................ [illegible]

అర్థము ॥ యస్యాత్। ఏదివేది। విషయాఖ్యం (విషయమనవిశేషముగా పుష్పగుచ్ఛనిబంధించుటనియర్థము). విషయ। విషయమను। ఆఖ్యాం। పేరుగలిగిన। వస్తు। వస్తువో। సః। అది। తత్త్వం। పరమార్థమైనబ్రహ్మముగా। వేద్యాం। తెలియదగినది। తత్। అట్లుగాన। తత్। దానిని। బ్రహ్మైవేతి। బ్రహ్మమేయానని। విదిత్వా। తెలిసికొని। తత్। ఆబ్రహ్మ। అహం। నేను (చకారముచేత) అహంచ। నేనును। తత్। ఆబ్రహ్మము। ఏవం। ఈప్రకారముగా। అజం। జననరహితుడైన। యం। ఏశ్రీహరిని। సనకాద్యాః। సనకుడు మొదలుగాగల। మునయః। మననశీలురైనవారు। ధ్యాయంతి। చిత్తమందుచింతించుచున్నారో ॥ సంసార.

> యద్యద్వేద్యం తత్తదహన్నేతివిహాయ। స్వాత్మజ్యోతిర్జ్ఞానమయానందమవాప్య తస్మిన్నస్మీత్యాత్మవిదో యం విదురీశం। తంసంసార ॥........................... ౧౦.

అర్థము ॥ యద్యత్। ఏదివేది। వేద్యం। తెలియబడునట్టిదేహేంద్రియాహంకారముమొదలయినదో। తత్తత్। అదిఅది। అహం। ఆత్మనేను। కాదుఅని। విహాయ। విడిచి। స్వాత్మజ్యోతిర్జ్ఞానమయానందం। స్వాత్మజ్యోతిః। స్వప్రకాశమైన। జ్ఞానమయ। జ్ఞానస్వరూపమైన। ఆనందం। ఆనందమును। అవాప్య। పొంది। తస్మిన్ ॥ అహం పదలక్ష్యార్థమై

శ ఆయా నందబంధురమ్ । అస్మీతి । నేనుఅని । ఆత్మవిదః । తన్నుతానెఱిఁగినమ
హానుభావులు । యం । ఈశం । ఏయీశ్వరునిని । విదుః । తెలిసికొనుచున్నారో ॥ సం.

> శ్లోకః ॥ హిత్వాహిత్వాదృశ్యమశేషం । సవికల్పం । మత్వా
> శిష్టం భాదృశిమాత్రం గగనాభం । త్యక్త్వా దేహం యం ప్రవి
> శంత్యచ్యుతభక్తాస్తం సంసార ॥.................. ౧౧.

అర్థము ॥ సవికల్పం । భేదముతోఁ గూడుకొనిన । దృశ్యం । కనుపడు । అశే
షం । సమస్తమును । (అనఁగా వెలుపల కనుపించు ప్రపంచమును లోపల మనః
కల్పితమైన ప్రపంచమును) । హిత్వాహిత్వా । (అసత్యమవుటచేతను
ఆత్మగాకపోవుటచేతను) బొత్తుగా పరిహరించి । శిష్టం । మిగిలిన । భాదృశి
మాత్రం । స్వప్రకాశచిన్మాత్రమును । (స్వచ్ఛమవుటవల్లను అసంగమవుటవల్ల
ను । వ్యాపకమవుటవల్లను) । గగనాభం । గగన । ఆకాశము । అభం ।
దృష్టాంతముగఁ గలిగినదానినిగ । మత్వా । తెలిసి । దేహం । శరీర
మును । త్యక్త్వా । నేనుకానుఅనివిడిచి । అచ్యుతభక్తాః । అచ్యుత । నశింప
నట్టి బ్రహ్మమందు । భక్తాః । నేనుఅనిభావనచేయుసత్పురుషులు ।
యం । తానైనయేనిన్ను । ప్రవిశంతి । ప్రవేశించుచున్నారో ॥ సంసార.

> శ్లోకః ॥ సర్వత్రాస్తే సర్వశరీరీ నచ సర్వః । సర్వంవేత్త్యేవేహ
> నయంవేత్తి చ సర్వః । సర్వత్రాంతర్యామితయేత్థం యమయ
> న్యస్తంసంసారధ్వాంత ॥.............................. ౧౨.

అర్థము ॥ యః । ఎవఁడు । సర్వత్ర । పృథివ్యాదులయందు । అస్తే ।
కొలఁదిమాలుటచేతను వ్యాపించియున్నాఁడో । సర్వశరీరీ । సమస్తశరీరములు
కలవాఁడో । సర్వః । దృశ్యమైనది సకలము । నచ । కాఁడో । సర్వం । సమస్త
మును । వేత్త్యేవ । ఎఱిఁగియున్నాఁడో । ఇహ । ఈపృథివ్యాదులయందు వ్యా
పకుఁడై యున్న । యంచ । ఏవనినైనను । సర్వః । సమస్తము । నవేత్తి । ఎఱుఁగ
దో । యః । ఏవఁడు । యమయన్ । నియమితక్రియలయందు ప్రవర్తింపఁ
చేయుచున్నవాఁడై । ఇత్థం । ఈచెప్పినరీతిగా । సర్వత్ర । అన్నిటను । అంతర్యా
మితయా । అంతర్యామిస్వరూపుఁడుగానున్నవాఁడో ॥ సంసార.

శ్లోకః ॥ సర్వంస్పృష్ట్వాస్వాత్మనియుక్త్వాజగదేతద్దృష్ట్వాత్మా
నంచైవమజంసర్వజనేషు సర్వాత్మైకోస్మీతివిదుర్యంజనహృ
త్స్థంతంసంసారధ్వాంత ॥.................. ౧౩.

అర్థము ॥ సర్వం । ఆకాశమునుమొదలైన । ఏతత్ । ఈఅనుభవింపబడు చున్నుండు।జగత్ ।సమస్తప్రపంచమును।స్వాత్మని।తనయందునే।యుక్త్వా। శ్రుతియుక్తులచేతను । దృష్ట్వా।కల్పితమని తెలిసి । అజం। జననరహితమైన ఆత్మానం।పరోక్షముకానితన్ను। సర్వజనేష్వేవ ।సకలజనులయందే।దృష్ట్వాచ।చూచియు।సర్వాత్మా।సర్వ।సమస్తములకు।ఆత్మ (అధిష్ఠానమనాట చేతనుజీవరూపుడనాటచేతను)ఆత్మనుగనుకనే।ఏకోస్మి।ఒకడనైతినని(ఆత్మజ్ఞులైనపురుషులు) । జనహృత్స్థం । జన । జీవులయొక్క । హృత్స్థం । హృత్ । హృదయమందు । స్థం । నేను నేను అనిప్రత్యక్షముగా తెలియబడుచుండు ।యం । అద్వితీయమైన యేశ్రీహరిని। విదుః।తానని తెలిసికొం చున్నారో ॥ సంసార॥

శ్లోకః ॥ సర్వత్రైకఃపశ్యతిజిఘ్రత్యథభుంక్తేస్పృష్టాశ్రోతా
బుధ్యతిచేత్యాహురిమంయం। సాక్షీచాస్తేకర్తృషుపశ్యన్ని
తిచాన్యేతం ॥ సంసార ॥.................. ౧౪.

అర్థము ॥ సర్వత్ర। బ్రహ్మాదిస్థావరాంతములయందు। ఏకః । ఒక్కడే। పశ్యతి ।చూచుచున్నాడు।జిఘ్రతి।ఆఘ్రాణించుచున్నాడు।అథ।అటువలెనె భుంక్తే ।భుజించుచున్నాడు । స్పృష్టా। స్పృశించుచున్నాడు।శ్రోతా।విం చున్నాడు । బుధ్యతి । అంతరింద్రియమైనబుద్ధిచేతనుభూతభవిష్యదాదు లనుతెలుసుకొనుచున్నాడు (చకారమువల్ల) సకలవ్యాపారములనుచే యున్నాడు। ఇతి। ఈరీతిగా।యమిమం। ఏయీశ్రీహరిని(అజ్ఞానావస్థయం దుఅవివేకులుఇట్టివాడని) ఆహుః। చెప్పుకొనుచున్నారో।అన్యేచ।వివేకము కలమరికొందఱుయితే । కర్తృషు। మనోబుద్ధీంద్రియములుతమతమవ్యాపా రములయందుప్రవర్తించుచుండగా। పశ్యన్।చూచుచు। సాక్షీ।సాక్షిగా।ఆస్తే। వున్నాడు। ఇతిచ।యీలాగుఅనియు। యం।ఏశ్రీహరిని। ఆహుః।చెప్పు చున్నారో॥ సంసార॥

శ్లోకః ॥ పశ్యఞ్ఛృణ్వన్నత్రవిజానన్రసయంత్సన్జిఘ్రన్బి
భ్రద్దేహమిమంజీవతయేత్థం । ఇత్యాత్మానంయంవిదురీశం
విషయజ్ఞం ॥ తంసంసార ॥ .... ౧౫.

అర్థము ॥ ఇమం దేహం । ఈదేహమును । జీవతయా । జీవరూపము
చేత । బిభ్రత్ । ధరించుచు । ఇత్థం ॥ ఈప్రకారముగా । పశ్యన్ । చక్షుస్సు
లచేతనుచూచుచు । శృణ్వన్ । శ్రోత్రములచేతవినుచు । అత్ర । ఈచి
త్తమందే । విజానన్ । బుద్ధిచేతనునిశ్చయించుచు । రసయన్ । రసనేంద్రియ
ముచేతనురసగ్రహణముచేయుచు । జిఘ్రన్ । ఘ్రాణేంద్రియముచేతనా
ఘ్రాణించుచు । ఇతి । ఈప్రకారముగా । విషయజ్ఞం । విషయములందె
లిసికొనునట్టి । ఆత్మానం । తన్ను । యమీశం । ఏశ్రీహరినిగా (మహా
పురుషులు) విదుః । తెలిసికొనుచున్నారో ॥

శ్లోకః । జాగ్రద్దృష్ట్వాస్థూలపదార్థానథమాయాందృష్ట్వా
స్వప్నేథాపిసుషుప్తౌసుఖనిద్రాం । ఇత్యాత్మానంవీక్ష్యము
దాస్తేచతురీయేతంసంసార ॥ .... ౧౬.

అర్థము ॥ జాగ్రత్ । జాగ్రద్దశయందుండు । యః । ఏయాత్మ । స్థూ
లపదార్థాన్ । పంచీకృతపంచమహాభూతకార్యములైనరూపరసాదులను
దృష్ట్వా । చూచి(అనుభవించి)అథ । తరువాతను । స్వప్నే । స్వప్నమం
దు । మాయాం । మాయారూపమయినవాసనామయమైనమిథ్యాగజాదు
లను । దృష్ట్వా । చూచి । అథ । పిమ్మట । సుషుప్తావపి । సుషుప్తియందును
సుఖనిద్రాం । సుఖ । సుఖస్వరూపమయిన । నిద్రాంఅజ్ఞానవృత్తిని । దృష్ట్వా ।
అనుభవించి । ఇతి । అవిద్యాదశయందునీప్రకారముగానున్న । ఆత్మానం
ఆత్మను । తురీయె । సమాధిదశయందు । వీక్ష్య । నిష్కళునిగాచూచి । ముదా
చ । స్వాత్మానుభవమువలనకలిగినసంతోషముచేతను । ఆస్తే । ఉన్నాడో ।
సంసార.

శ్లోకః ॥ పశ్యన్ బుద్ధ్యా । ప్రత్యగరూపో గుణభేదా న్నానాకా
రాన్ స్ఫాటికవ ద్భాతి విచిత్రః । భిన్నశ్ఛన్నశ్చాయ మజః కర్మ
ఫలైర్య స్తంసంసార ॥ .... ౧౪.

అర్థము ॥ యః । ఏయాత్మ । శుద్ధః । సుఖదుఃఖసంబంధశూన్యుడు । అశరీరః । నాకారరహితుడు । అజః । జననరహితుడు । ఏకోఽపి । అద్వితీయుడైనను । గుణభేదాత్ । త్రిగుణభేదములయిన । నానాకారాన్ । దేవమనుష్యపశ్వాదిరూపములను । పశ్యన్ । చూచుచు । కర్మఫలైః । కర్మఫలములైనసుఖదుఃఖముల చేతను విచిత్రః । అనేకరూపములుగలవాడును । భిన్నః । పరిచ్ఛిన్నుడును । స్ఫాటికవత్ । స్ఫటికశిలవలెను । భాతి । ప్రకాశించుచున్నాడో । అయం । ఇతడె । ఛన్నశ్చ । దేహాంతరములయందు తెలియబడనివాడవుచున్నాడో ॥ సంసార.

శ్లోకః ॥ బ్రహ్మావిష్ణూరుద్రహుతాశౌ । రవిచంద్రావింద్రో
వాయుర్యజ్ఞ ఇతీత్థం పరికల్ప్య । ఏకం సంతం యం బహుధాహు
ర్మతిభేదాత్తంసంసార ॥ ౧౫.

అర్థము ॥ బ్రహ్మా । సృష్టికర్తయగుబ్రహ్మ । విష్ణుః । పాలకుడయినవిష్ణువు రుద్రహుతాశౌ । రుద్ర । సంహారకుడయినరుద్రుడు । హుతాశౌ । అగ్ని । రవిచంద్రౌ । సూర్యుడు । చంద్రుడు । ఇంద్రః । ఇంద్రుడు । వాయుః । వాయువు । యజ్ఞః । శ్రీవిష్ణువుయొక్కమూర్త్యంతరమయినయజ్ఞమూర్తి । ఇతి । ఈలాగునని । మతిభేదాత్ । మతి । బుద్ధియొక్క । భేదాత్ । వైచిత్ర్యమువలన । ఏకం । ఒకడుగా । సంతం । ఉండునట్టి । యం । ఏశ్రీహరిని । ఇత్థం । ఈరీతిని । పరికల్ప్య । నామరూపములనుకల్పించి । బహుధా । అనేకవిధములుగా । ఆహుః । చెప్పుచున్నారో ॥ సంసార ॥

శ్లో॥ సత్యంజ్ఞానంశుద్ధమనంతంవ్యతిరిక్తంశాంతంగూఢం
నిష్కళమానందమనన్యం। ఇత్యాహాదౌయంవరుణోసౌ
భృగవేజంతంసంసార॥ .... ౧౯.

అర్థము॥ సత్యం। అబాధ్యమయినట్టియు। జ్ఞానం। జడభిన్నమైనట్టియు। శుద్ధం। కర్తృత్వాదిరూపమైనమాలిన్యరహితమయినట్టియు। అనంతం। పరిచ్ఛేదత్రయశూన్యమైనట్టియు। వ్యతిరిక్తం। పంచకోశభిన్నమైయుండు లకుసాక్షియైనట్టియు। శాంతం। సర్వోపద్రవరహితమైనట్టియు। గూఢం। గ్రహింపబడనట్టియు। అజం। జన్మరహితమైనట్టియు। అనన్యం। అద్వితీయరూపమైనట్టియు। యం। ఏపరబ్రహ్మమును। అసౌ। వరుణః। ఈవరుణుడు। భృగవే। భృగువను కొమరుడయినమహర్షికొరకు। ఆదౌ। పూర్వకాలమందు। ఇతి। ఈప్రకారముగ। ఆహ। చెప్పెనో॥ సంసార.

శ్లో॥ కోశానేతాన్పఞ్చరసాదీనతిహాయ బ్రహ్మాస్మీతిస్వా
త్మనినిశ్చిత్యదృశిస్థః। పిత్రాదిష్టోవేదభృగుర్యంయజురంతేతం
సంసార॥ .... ౨౦.

అర్థము॥ రసాదీన్। అన్నమయకోశముమొదలుగాగల। ఏతాన్। ఈ। పఞ్చకోశాన్। ఆయిదుకోశములను। అతిహాయ। విడిచి। దృశిస్థః। సాక్షియయినచైతన్యస్వరూపుడైయుండి। స్వాత్మని। తనయాత్మయందు। బ్రహ్మాస్మీతి। బ్రహ్మనైయున్నాననని। నిశ్చిత్య। నిశ్చయించి। యజురంతే। యజుః। యజుర్వేదమునకు। అంతే। శిరస్సైనతైత్తిరీయోపనిషత్తునందు। పిత్రా। తండ్రియయినవరుణునిచేతను। ఆదిష్టః। ఉపదేశింపబడ్డ। భృగుః। భగవన్మహర్షి। యం। ఏశ్రీహరిని। వేద। తానని తెలిసికొనుచున్నాడో॥ సంసార.

శ్లో॥ యేనావిష్టోయస్యవశక్త్యాయదధీనః। క్షేత్రజ్ఞోయం
కారయితాజంతుషుకర్తుః కర్తాభోక్తాత్మాత్రహిచిచ్ఛక్త్య
ధిరూఢస్తంసంసార॥ .... ౨౧.

అర్థము॥ యేన। ఏపరమేశ్వరునిచేత। ఆవిష్టః। ఆవేశింపబడ్డవాడును। యస్య

స్య। ఏతత్ మే స్వతనిర్యుక్త్యా। శక్త్యా। మాయచేతను। ఆవిష్టశ్చ। ఆవేశిం
పబడ్డవాడుగనుకనే। అయం క్షేత్రజ్ఞః। ఈజీవుడు। యదధీనః। ఏపరమేశ్వ
రునియందధీనమయినవాడై। వర్తతే। సర్వవ్యాపారములయందున్నాడో।
జంతుషు। సర్వభూతములయందు। కర్తుః। కర్మను జేయువానికి। కారయి
తా। చేయించువాడనియు। అత్ర। ఈకార్యకారణసంఘాతమయిన దేహమం
దు। చిచ్ఛక్త్యధిరూఢః। చిత్స్వరూపవ్యాప్తుడై। కర్తా। కర్తయనియు। భో
క్తాత్మా। భోక్తృస్వరూపుడనియు। హి। ప్రసిద్ధమయినవాడో। తం। సం
సార.

శ్లోకః ॥ సృష్ట్వాసర్వంస్వాత్మశక్త్యేద్ధమతర్క్యం। వ్యాప్యా
ధాంతఃకృత్స్నమిదం సృష్టమశేషం। సచ్చత్యచ్చాభూత్పర
మాత్మా। సయఏకస్తంసంసార ॥.............. ౨౨.

అర్థము॥ సః। ఉపనిషత్తులయందు ప్రసిద్ధుడయిన। ఏకః। ఒకడయిన।
యః। ఏ శ్రీహరి। ఇత్థం। ఈలాగుననేకప్రకారములుగ ననుభవింపబడు
చు అతర్క్యం। తర్కింపశక్యము గాని। సర్వం। సమస్తమయిన। ఇదం। ఈ
ప్రపంచమును। సృష్ట్వా। సృజించి। అథ। పిమ్మట। సృష్టం। సృజింపబడిన।
అశేషం। సమస్తమయిన। కృత్స్నం। యావత్ప్రపంచమును। స్వాత్మ
శక్త్యా। స్వస్వరూపశక్తి చేతనే। అంతః। లోపలను। వ్యాప్య। ప్రవేశించి।
సచ్చ। ప్రత్యక్షరూపుడును। త్యచ్చ। పరోక్షరూపుడును। అభూత్। అ
య్యెనో॥ సంసార.

శ్లోకః ॥ వేదాంతైశ్చాధ్యాత్మికశాస్త్రైశ్చపురాణైశ్శాస్త్రై
శ్చాన్యైస్సాత్వతతంత్రైశ్చయమీశం దృష్ట్వాధాంతశ్చేతసి
బుద్ధ్వావివిశుర్యం ॥ తంసంసార ॥.......... ౨౩.

అర్థము॥ వేదాంతైః। ఉపనిషత్తుల చేతను। ఆధ్యాత్మికశాస్త్రైశ్చ। జీవుని న
ధికరించియుండు సాంఖ్యాదిశాస్త్రముల చేతను। పురాణైశ్చ। విష్ణుపురాణా

దులచేతను । అన్యైః । ఇతరములయిన । శాస్త్రైశ్చ । వైశేషికాదిశాస్త్ర
ములచేతను । సాత్వతతన్త్రైశ్చ ॥ పాంచరాత్రాద్యాగమములచేతను ।
యమీశం । ఏవిష్ణువును । దృష్ట్వా । తెలిసికొని ॥ అథ ॥ తర్వాత । అం
తః । లోపలను । చేతసి ॥ మనస్సునందు ॥ బుద్ధ్వా । ధ్యానముచేనావ
స్తువునేననియనుభవించి (మహాపురుషులు) యం । ఏశ్రీహరిని ॥ వివిశుః
తానే నేననిపొందిరో ॥ సంసార ॥

శ్లోకః । శ్రద్ధాభక్తిధ్యానశమాద్యైర్యతమానైర్జ్ఞాతుం శ
క్యో దేవ ఇహైవాశు య ఈశః ॥ దుర్విజ్ఞేయో జన్మశతైశ్చాపి
వినాతైస్తం సంసార ॥ ౨౪

అర్థము ॥ శ్రద్ధా । శ్రుతిగురువాక్యములయందువిశ్వాసము । భక్తి । గురు
వునందును విష్ణువునందును ప్రీతి ॥ ధ్యాన । గురువుచేనుపదేశింపబడినబ్రహ్మ
మందేకచింతయు । శమ । చిత్తమునువిషయములనుండిమరల్చుట । ఆద్యైః
మొదలుగాగలవానిచేతను । యతమానైః । సాక్షాత్కారమునిమిత్తము
యత్నముచేయువారిచేత ॥ దేవః ॥ స్వప్రకాశుడైన । య ఈశః । ఏపర
మేశ్వరుడు ॥ ఇహైవ ॥ ఈలోకమందే । (లేక ఈదేహమందే) ఆశు । శీ
ఘ్రముగ । జ్ఞాతుం । స్వస్వరూపముచే దెలిసికొనుటకొరకు । శక్యః । శ
క్యుడో ॥ తైర్వినా । ఆసాధనములచేదక్క । జన్మశతైశ్చాపి । నూరుజ
న్మములచేతనైనను । యః । ఏపరమేశ్వరుడు । దుర్విజ్ఞేయః । తెలియశ
క్యుడుకాడో ॥ తం సంసార ॥

శ్లోకః ॥ యస్యాతర్క్యం స్వాత్మవిభూతేః పరమార్థం । స
ర్వం ఖల్విత్యత్రనిరుక్తం శ్రుతివిద్భిః । తజ్జాదిత్వాదబ్ధితరంగాభ
మభిన్నం । తం సంసార ॥ ౨౫

అర్థము ॥ స్వాత్మవిభూతేః । స్వాత్మ । తనయొక్కయే ॥ విభూతేః ॥ వి
విధజగదాకారభవనముగల ॥ యస్య । ఏవిష్ణువుయొక్క ॥ అతర్క్యం ।

శ్రీహరిస్తవః

తత్ప్రపంచలపిశాని విగసుక నే । పరమార్థం । నిర్వికారమైనవాస్తవమ్మువ యయు । సర్వం ఖల్విదిత్యత్ర । సర్వంఖల్విదం బ్రహ్మయనుచో । శ్రుతిభిః । తత్త్వవేత్తల చేతను । నిరుక్తం । సర్వాధిష్ఠానమని నిర్వచింపబడినదో । తజ్జాదిత్వాత్ । తత్ । ఆబ్రహ్మమువలన । జాదిత్వాత్ । పుట్టువు । లయము । స్థితి కలదియగుటవలన । అబ్ధితరంగాభం । సముద్రతరంగతుల్యమై । అభిన్నం । వేఱుకానిదియో ॥ సంసార ॥

శ్లోకః ॥ దృష్ట్వా గీతాస్వక్షరతత్త్వం విధినాజం భక్త్యా । గుర్వ్యాలభ్యాహృదిస్థం దృశిమాత్రం । ధ్యాత్వా తస్మిన్నస్మ్యహమిత్యత్ర విదుర్యం తం సంసార ॥.......... ౯౬.

అర్థము ॥ గీతాసు । శ్రీభగవద్గీతలయందు । అజం । జన్మములేని । అక్షరతత్త్వం । బ్రహ్మతత్త్వమును । విధినా । శాస్త్రవిధిచేత । దృష్ట్వా । తెలిసికొని । గుర్వ్యా । శ్రేష్ఠమైన । । భక్త్యా । త్వంపదార్థపరిశోధనరూపమైన । భజనముచేత । అహమిత్యత్ర । అహమనుచో । దృశిమాత్రం । చైతన్యమాత్రమును । హృదిస్థం । హృదయమందుసాక్షిరూపముగనున్నదానిని । ఆలభ్య । తెలిసి । ధ్యాత్వా ఐక్యముగ ధ్యానించి । తస్మిన్ । ప్రత్యగభిన్నమైన ఆపరబ్రహ్మమందు । అస్మి । ఏకమైతినని । యం । శ్రీహరిని । విదుః । ఎఱుగుచున్నారో । సంసార ॥

శ్లోకః ॥ క్షేత్రజ్ఞత్వం ప్రాప్య విభుః పంచముఖైర్విషయైర్భుంక్తే ఽజస్రం భోగ్యపదార్థాన్ ప్రకృతిస్థః । క్షేత్రే క్షేత్రేష్వప్స్వింద్వదసంగో బహుధా స్తైతం సంసార ॥............... ౨౭.

అర్థము ॥ విభుః । సర్వవ్యాపకుడయిన । యః । శ్రీహరి । ప్రకృతిస్థః । ప్రకృతి । అవిద్యాతత్కార్యములయందు । స్థః । ప్రతిబింబరూపముగానుండి । క్షేత్రజ్ఞత్వం । జీవభావమును । ప్రాప్య । పొంది । పంచముఖైః । పంచయజ్ఞనేంద్రియముల్పైన పంచేంద్రియములచేతను । భోగ్యపదా

ర్థాన్ । భోగ్య । అనుభవయోగ్యములైన । పదార్థాన్ । శబ్దాదివిషయ
ములను । అజస్రం । ఎల్లప్పుడుభుక్త్వా । అనుభవించుచున్నాడో । ఏకః ।
ఒకడైనయేశ్రీహరి । క్షేత్రే క్షేత్రే । ప్రతిశరీరముదంతఃకరణోపాధులం
దు । బహుధా । అనేకవిధములుగ । అప్సు । అనేకపాత్రములనుండును
దకమునందు । ఇందువత్ । చంద్రుడువలె । ఆస్తే । ఉన్నాడో ॥సంసార॥

శ్లోకః । యుక్త్యాలోడ్యవ్యాసవచాంస్యత్రహిలభ్యః క్షేత్ర
క్షేత్రజ్ఞాంతరవిద్భిఃపురుషాఖ్యః ।యోహంసోసావస్మ్యహ
మేవేతివిదుర్యంతంసంసార ॥ ౨౮

అర్థము ॥ వ్యాసవచాంసి । వ్యాస । వేదవ్యాసునియొక్క । వచాంసి ।
బ్రహ్మసూత్రములను । ఆలోడ్య । లెస్సగవిచారించి । యుక్త్యా । తర్కా
దిప్రమాణముచేత । క్షేత్రక్షేత్రజ్ఞాంతరవిద్భిః । క్షేత్ర । దేహాదులయొ
క్కయు । క్షేత్రజ్ఞ । జీవులయొక్కయు । అంతర । వివేకమును । విద్భిః । తెలియువారి
చేతపురుషాఖ్యః (దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్యతచే పూర్ణుడుగాన) పురుషు
డనుపేరుగల । యః । ఏపరమాత్మ । అత్రహి । ఈదేహేంద్రియాదిసంఘాతమం
దే । లభ్యః । పొందశక్యుడో । యోహం । ఏనేను । సోసౌ । ఆయీపరమేశ్వ
రుడను । సః । ఆపరమేశ్వరుడు । అహమేవ । నేనే । అస్మి । అయితిన
ని । ఇతి । ఈలాగున । యం । ఏశ్రీహరిని । విదుః । ఎఱుగుదురో ॥సం॥

శ్లోకః । ఏకీకృత్యానేకశరీరస్థమిమంజ్ఞం । యంవిజ్ఞాయేహై
వసవివాశుభవంతి । యస్మిన్లీనానేహపునర్జన్మలభంతేతం
సంసార ॥ ౨౯

అర్థము ॥ అనేకశరీరస్థం । అనేక । తిర్యగాదిరూపములుగననేకములయిన
శరీర । దేహములందు । స్థం । సాక్షిగనున్న । ఇమం । ఈ । జ్ఞం । జ్ఞా
తన్యమును । ఏకీకృత్య । పరమాత్మాభిన్నముగాదెలిసికొని । యం । ఏశ్రీహ
రిని । విజ్ఞాయ । సాక్షాత్కారముచేసికొని । ఇహైవ । ఈదేహమందే ।

అతు । అప్పుడే । సువ । అవిష్ఠవే । భవంతి ॥ అవుచున్నారో ॥ యస్మిక ఏ శ్రీహరియందు । లీనాః । మిక్కి సూక్ష్మమై । ఇహ । ఈసంసారమందు ॥ పునః । మతియు । జన్మ । పుష్టి పున । నలభంతే ॥ పొందరో ॥ సంసార ॥

శ్లోకః ॥ ద్వంద్వైకత్వంయచ్చమధుబ్రాహ్మణవాక్యైః కృత్వా శక్రోపాసనమాసాద్యవిభూత్యా యోసౌసోహంనాస్మ్యహం మేవేతివిదుస్తంసంసార ॥ .... ౩౦.

అర్థము ॥ మధుబ్రాహ్మణవాక్యైః । బృహదారణ్యకమధుబ్రాహ్మణమండలి వాక్యములచేత । యచ్చ । ఏ । ద్వంద్వైకత్వం । ద్వంద్వ । ద్వంద్వముల కు । ఏకత్వం । ఐక్యమును । కృత్వా । చేసి । (గ్రహించి) శక్రోపాసనం । శక్ర । దేవేంద్రునియొక్క । ఉపాసనం । ఉపాసనమును । విభూత్యా ॥ ఈశ్వరభావ ప్రతిపత్తిచేతను ॥ ఆసాద్య । పొంది ॥ యోసౌ ॥ ఏయీస ద్వాత్మగలడో । సోహం । అతడేనేను । యోహం ॥ బుద్ధ్యాదిసాక్షియైన యే నేనుగలనో । సఏవాహమస్మి నేనేయతడనయితిని । ఇతి । ఇట్లని । యం । ఏ శ్రీహరిని । విదుః । తెలిసికొనుచున్నారో ॥ సంసార ॥

శ్లోకః ॥ యోయం దేహే చేష్టయితాంతఃకరణస్థః । సూర్యేచాసౌ తాపయితా సోస్మ్యహమేవ । ఇత్యాత్మైక్యోపాసనయా యంవిదురీశంతంసంసార ॥ ౩౧

అర్థము ॥ యోయం । ఏయీయాత్మ । దేహే । శరీరమందు । అంతఃకరణస్థః ॥ అంతఃకరణోపాధికుడై । చేష్టయితా ॥ ప్రవర్తకుడో ॥ అసౌ । ఇతడే । సూర్యేచ । సూర్యునియందునుండి ॥ తాపయితా । తపింపజే యువాడు । సః । అతడు । అహమేవాస్మి ॥ నేనేయయితిని । ఇతి । ఈ రీతిని । ఆత్మైక్యోపాసనయా । ఆత్మ । జీవాత్మపరమాత్మలయొక్క । ఐక్య విశ్యరూపమైన । ఉపాసనయా । ఉపాసనముచేతను । యమీశం । ఏయీ

శ్యుని ॥ విదుః । తెలిసికొనుచున్నారో ॥ సంసార ॥

శ్లోకః ॥ విజ్ఞానాంశో యస్యసతశ్శక్త్యధిరూఢో । బుద్ధిర్బుధ్య
త్యత్రబహిర్బోధ్యపదార్థా న్నైవాంతస్థం బుధ్యతియం బోధ
యితారం తం సంసార ॥ .... 3౨.

అర్థము ॥ సతః । పరమార్థమైనసద్రూపుడైన । యస్య । ఏవిష్ణువుయొక్క । వి
జ్ఞానాంశః ॥ విజ్ఞాన । స్వరూపజ్ఞానముయొక్క । అంశః ॥ అంశమువంటి
యంశము । శక్త్యధిరూఢః । శక్తి । అవిద్యాశక్తియందు । అధిరూఢః ।
ప్రతిబింబితమై । (అనగాజీవుడై) బహిః । వెలుపలను । బోధ్యపదార్థాన్ ।
బోధ్య । తెలియదగిన । పదార్థాన్ ॥ ఘటపటాదులను । అత్ర । ఈజగత్తు
నందు । బుధ్యతి । తెలిసికొనుచున్నదో । బుద్ధిస్తు । బుద్ధియయినను । అం
తస్థం । తనలోపలనున్న । బోధయితారం । సకలజ్ఞానప్రదాతయగు ।
యం । స్వయంప్రకాశుడైనశ్రీహరిని । నైవబుధ్యతి । ఎఱుగనేరదో
సంసార ॥

శ్లోకః ॥ కోయందేహే దేవ ఇతీత్థం సువిచార్య జ్ఞాతా శ్రోతా
నందయితా చైష హి దేవః । ఇత్యాలోచ్య జ్ఞాంశ ఇహాస్మీతి వి
దుర్యం తం సంసార ॥ .... 33.

అర్థము ॥ దేహే ॥ కార్యకారణసంఘాతమందు । అయంకః । వీడెవ
డు । ఇతి ॥ ఈలాగున । సువిచార్య । బాగుగావిచారించి । ఏషహిదే
వః ॥ అపరోక్షముగప్రకాశించు నీస్వప్రకాశస్వరూపుడే । జ్ఞాతా ।
తెలిసికొనువాడు । శ్రోతా । వినువాడు । ఆనందయితాచ । సంతోషపె
ట్టువాడును । ఇతి । ఈలాగున । ఆలోచ్య । విచారించి । ఇహ । ఈదే
హమందు । జ్ఞాంశః । చైతన్యాంశము । అస్మీతి । అయితినని । యం
శ్రీహరిని । విదుః । తెలిసికొనుచున్నారో ॥ సంసార ॥

శ్లోకః ॥ కో హ్యేవాన్యాదాత్మని న స్యాదయమేష హ్యేవా
నందః । ప్రాణితిచాపానితి చేతి । ఇత్యస్తిత్వం వక్త్యుపపత్త్యా
శ్రుతిరేషా తం సంసార ॥ ౩౪

అర్థము ॥ ఆత్మని కార్యకారణసంఘాతమైన దేహమందు । అయం ఈ చిదానందస్వరూపుడైన ఆత్మ । న స్యాద్యది । లేకున్నను కో హ్యేవ । ఏ పురుషుడు । అన్యాత్ । ప్రాణనాదివ్యాపారమును చేయునో ॥ ఏష హ్యేవ ఆనందః । ఈ చిదానందస్వరూపుడైన ఆత్మయే । ప్రాణితిచ । ప్రాణవ్యాపారమును జేయుచున్నాడు । అపానితిచ । అపానవ్యాపారమును జేయుచున్నాడు । ఇతి । ఈలాగునని । ఉపపత్త్యా । ఉపపత్తిచేతను । ఏషా శ్రుతిః । ఈ తైత్తిరీయశ్రుతి । అస్తిత్వం । ఏ శ్రీహరియొక్క సత్తను । వక్తి । చెప్పుచున్నదో ॥ సంసార ॥

శ్లోకః ॥ ప్రాణో వాహం వాక్ఛ్రవణాదీని మనో వా బుద్ధిర్వా
హం వ్యస్త ఉతాథాపి సమస్తః । ఇత్యాలోచ్య జ్ఞప్తిరిహాస్మీతి
విదుర్యం తం సంసార ॥ ౩౫

అర్థము ॥ అత్ర । ఈ శరీరమందు । అహం । నేను - ప్రాణోవ - ప్రాణమనా. అహం । నేను । వాక్ఛ్రవణాదీని । శ్రోత్రము మొదలుగగల యింద్రియములనా । అహం । నేను । ఉత । లేక - మనోవా । మనసునా । అహం నేను । బుద్ధిర్వా । బుద్ధినా । అహం । నేను - వ్యస్తః । ప్రాణాదులయందు వేరైనవాడనా । అహం నేను । అథాపి । లేక సమస్తః । ప్రాణాదుల సంఘాతమనా । ఇతి । ఈలాగునని । ఆలోచ్య । విచారించి । ఇహ । వీనియందు । జ్ఞప్తిః । చైతన్యస్వరూపుడను । అస్మి । అయితిని । ఇతి । ఈలాగునని విచారించి । యం । ఏ శ్రీహరిని । విదుః । తెలిసికొనుచున్నారో ॥ సంసార ॥

శ్లోకః ॥ నాహంప్రాణోనైవశరీరంనమనోహం । నాహం
బుద్ధిర్నాహమహంకారధియౌ చయోఽత్రజ్ఞానాంశస్సోఽస్మ్యహ
మేవేతివిమృశ్యాంతంసంసార ॥ ౩౬

అర్థము ॥ అహం । నేను । ప్రాణః । ప్రాణము । న । కాను । శరీరం । శరీరమును । నైవ । కానేకాను । అహం । నేను । మనః । మనస్సు । న । కాను । అహం । నేను । బుద్ధిః । బుద్ధి । న । కాను । అహం । నేను । అహంకారధియౌచ । అహంకారమును చిత్తమును । న । కాను । అత్ర । ఈప్రాణాదికమందు । యః । ఎవడు । జ్ఞానాంశః । జ్ఞానస్వరూపుడో । సఏవ । ఆవిష్ణువే । అహం । నేను । అస్మి । అయితిని । ఇతి । ఈలాగు న । యం । ఏశ్రీహరిని । విమృః । తెలిసికొనుచున్నానో ॥ తంసంసార ॥

శ్లోకః ॥ సత్తామాత్రంకేవలవిజ్ఞానమజం । సత్సూక్ష్మం ।
నిత్యంతత్త్వమసీత్యాత్మసుతాయ * సామ్నామంతేప్రాహాపి
తాయంవిభుమాద్యంతంసంసార ॥ ౩౭

అర్థము ॥ సత్తామాత్రం * సత్తామాత్రమైనట్టియు * కేవలవిజ్ఞానం * కేవలజ్ఞానస్వరూపుడైనట్టియు * అజం * జననరహితమైనట్టియు * సత్ * సత్యస్వరూపుడైనట్టియు * సూక్ష్మం * ఇంద్రియములకగోచరింపనట్టియు * నిత్యం * నాశరహితమైనట్టియు-విభుం * సర్వవ్యాపకమైనట్టియు * ఆద్యం * ఈజగమునకు నిమిత్తోపాదానకారణమైనట్టి * యం * ఏశ్రీవిష్ణువును * సామ్నామంతే * సామవేదోపనిషత్తునందు * తత్త్వమసీతి * తత్ * ఆశ్రీవిష్ణువు * త్వం * నీవు * అసి * అయితివని * పితా * ఉద్దాలకుడను ఋషి * ఆత్మసుతాయ * తనకొడుకైన శ్వేతకేతువు కొరకు * ఇతి * ఈలాగున * ప్రాహ * మఱిమఱియుపదేశించెనో ॥ తం ॥

శ్లోకః ॥ మూర్తామూర్తే పూర్వమపోహ్యా థసమాధౌ దృశ్యం
సర్వం నేతిచ నేతీతి విహాయ చైతన్యాంశే * స్వాత్మని సంతం
చవిదుర్యం తం సంసార ॥........................ ౩౮

అర్థము ॥ పూర్వం * ముందుగాను సమాధౌ * ఏకాగ్రచిత్తమునకు నునికి పట్టయిన * చైతన్యాంశే * చిన్మాత్రమైనట్టి * స్వాత్మని * తనకంటె వేఱుగాని శ్రీవిష్ణువునందు * మూర్తామూర్తే * ఆరోపింపబడియుండు దృశ్యాదృశ్యవస్తువులను * అపోహ్య * ఆత్మకాదని నిషేధించి * అథ * ఈలాగునగానున్నను * దృశ్యం సర్వం * ఇంద్రియములకు గోచరించు సమస్తమును * నేతి నేతీతి * కాదు కాదని * విహాయ * విడిచి * సంతం * స్వరూపుడై మిగిలియున్నవానిని * యం * ఏ శ్రీహరిని * విదుః * తెలిసికొనుచున్నారో ॥ సః ॥

ఓతం ప్రోతం యత్ర చ సర్వం గగనాంతం * యోఽస్థూలానణ్వా
దిషు సిద్ధోఽక్షరసంజ్ఞః * జ్ఞాతాతోఽన్యో నేత్యుపలభ్యో నచ వేద్య
స్తం సంసార ॥ ౩౯

అర్థము ॥ యత్ర * ఏ శ్రీవిష్ణువునందు * గగనాంతం * అవ్యాకృతాకాశపర్యంతమయిన * సర్వం * ఈ సమస్త ప్రపంచము * ఓతం ప్రోతం చ * తంతువులయందు పటమువలె కల్పింపబడినదో * యశ్చ * ఏ శ్రీహరి * అస్థూలానణ్వాదిషు * అస్థూలమనణ్విత్యాదివాక్యములయందు * అక్షరసంజ్ఞః * నాశరహితుడౌటచేత అక్షరుడను పేరుగలిగి * సిద్ధః * ప్రసిద్ధుడో * అతః * ఈ అక్షరస్వరూపుడైన శ్రీహరికంటె * అన్యః * మఱియొక * జ్ఞాతా * తెలియువాడు * న * లేడు * ఇతి * ఈరీతిని * ఉపలభ్యః * తెలియదగినవాడై * నచ వేద్యః * విషయములవలె నెఱి యదగువాడు కాడో ॥ తం సంసార ॥

శ్లోకః ॥ తావత్సర్వంసత్యమివాభాతియదేతద్యావత్సోఽస్మి
త్యాత్మనియోజ్ఞోనహిదృష్టః * దృష్టేతస్మింత్సర్వమసత్యం
భవతిదంతంసంసార ॥ ౪౦

అర్థము ॥ యావత్ * ఎంతమట్టుకు * ఆత్మని * కార్యకారణసంఘాత మైనదేహమందు *యః జ్ఞః * జ్ఞానస్వరూపుడైనయేశ్రీహరిగలడో * సః * అతడే * అస్మీతి * అయితినని * నహిదృష్టః * చూడబడలేదో తావత్ * అంతమట్టుకు * యదేతత్ * ఏయీ * సర్వం * సమస్తప్రపంచము * సత్యమివ * సత్యమైనదివలె * ఆభాతి * తోచుచున్నది* తస్మిన్ * తనకంటెవేఱుగానిశ్రీహరి * దృష్టేసతి * తెలియబడుచుండగా * ఇదంసర్వం * ఈసమస్తప్రపంచము * అసత్యంభవతి*లేనిదియగుచున్నదో ॥ సంసార॥

శ్లోకః ॥ రాగాముక్తంలోహయుతం హేమయథాగ్నౌ
యోగాష్టాంగైరుజ్వలితజ్ఞానమయాగ్నౌ*దగ్ధ్వాత్మానంజ్ఞం
పరిశిష్టంచవిదుర్యంతంసంసార ॥ ౪౧

అర్థము ॥ రాగ * కామక్రోధాదులచేతను * అముక్తం * విడువబడనట్టి * ఆత్మానం * మనస్సును * లోహయుతం * లోహ * తామ్రము మొదలయినవానితో * యుతం * కలిసినట్టి * హేమ * బంగారును * అగ్నౌ * అగ్నియందు * యథా * ఏలాగుననో * తథా* ఆలాగుననే * యోగాష్టాంగైః * యోగ * జీవబ్రహ్మైక్యమునకుసాధనములైన* అష్టాంగైః * నిర్గుణవిషయములైనయమ నియమాద్యంగములచేత * ఉజ్వలితజ్ఞానమయాగ్నౌ * ఉజ్వలిత * ప్రకాశింపచేయబడిన * జ్ఞానమయ * జ్ఞానస్వరూపమైన * అగ్నౌ * అగ్నియందు * దగ్ధ్వా * దహించి * పరిశిష్టం * మిగిలియున్న * జ్ఞం * జ్ఞానస్వరూ

పుడైన * యం * ఏ శ్రీహరిని * విదుః * తెలిసికొనుచున్నారో ॥సం॥

శ్లోకః ॥ యంవిజ్ఞానజ్యోతిషమాద్యంసువిభాంతంహృద్య
ర్కేందగ్న్యోకసమీడ్యంతటిదాభం * భక్త్యారాధ్యేహై
వవిశంత్యాత్మనిసంతంతంసంసార ॥ ౪౨

అర్థము ॥ హృది * హృదయమందు * తటిదాభం * మెరుపుయొక్క
కాంతికలదిగ * సువిభాంతం * జీవరూపముగలెస్సగప్రకాశించుచున్న
ట్టియు*విజ్ఞానజ్యోతిషం * విజ్ఞానప్రకాశరూపమైనట్టియు ।ఆద్యం *
సర్వకారణమైనట్టియు * అర్కేందగ్న్యోకసం * అర్కేందగ్ని *
సూర్యచంద్రాగ్నులు *ఓకసం* స్థానముగాగలట్టియు*ఈడ్యం * స్తుతిం
పదగిన * యం * ఏ శ్రీహరిని * భక్త్యా * భక్తిచేతను * ఆరాధ్య*
ఆరాధించి * ఇహైవాత్మని * ఈదేహమందే * సంతం * తానై
యున్నవానినిగ * విశంతి * పొందుచున్నారో ॥సంసార॥

శ్లోకః ॥పాయాద్భక్తంస్వాత్మనిసంతం*పురుషంయోభక్త్యా
స్తౌతీత్యాంగిరసంవిష్ణురిమంమాం * మయ్యాత్మానంస్వా
త్మనిసంహృత్యసదైకస్తంసంసార ॥ ౪౩

అర్థము ॥ ఏకః ॥ ఒకడైన * యః * ఏవిష్ణువు * ఆత్మానం * తనఅం
తఃకరణమును * స్వాత్మని * తనస్వరూపమైన *మయి * నాయందు*
సంహృత్య * స్థిరముగానిలిపి * ఆంగిరసం * అవయవములయొక్కరస
భూతుడవైన * ఇమం * ఈ * మాం * సచ్చిదానందరూపుడవైననన్ను
సదా * ఎల్లప్పుడు * భక్త్యా * భక్తిచేతను * స్తౌతి * అభిన్నముగ
స్తుతిజేయుచున్నాడు * ఇతి * ఈలాగుననని * స్వాత్మని * తనయం
దు * సంతం * తనకభిన్నముగనుండు * భక్తం * భక్తుడైనట్టి * పురు
షం * పురుషుని * పాయాత్ * రక్షించునో ॥ సంసార ॥

శ్లోకః ॥ ఇత్థంస్తోత్రంభక్తజనేడ్యంభవభీతిధ్వాంతార్కాభంభగవత్పాదీయమిదంయః ॥ విష్ణోర్లోకంపఠతిశృణోతివ్రజతిజ్ఞోజ్ఞానంజ్ఞేయంస్వాత్మనిచాప్నోతిమనుష్యః ॥ ౪౪

అర్థము ॥ భక్తజనేడ్యం * భక్త * భక్తులైన * జన * జనులచేత * ఈడ్యం * పఠింపదగినట్టియు * భవభీతిధ్వాంతార్కాభం * భవ * సంసారమువలనకలిగిన * భీతి * జననమరణరూపమైనభయమనెడు * ధ్వాంత * చీకటికి * అర్కాభం * సూర్యునివంటి * భగవత్పాదీయ్యం శ్రీశంకరభగవత్పాదాచార్యులచేరచియింపబడిన * ఇదంస్తోత్రం * ఈ స్తోత్రమును * ఇత్థం * ఈచెప్పినక్రమముగ * పఠతి * పఠించుచున్నాడో * శృణోతి * వినుచున్నాడో * సః * అతడు * విష్ణోః * సగుణస్వరూపుడైనశ్రీమహావిష్ణువుయొక్క * లోకం * నివాసస్థానమైనవైకుంఠలోకమును * వ్రజతి * పొందుచున్నాడు * యః * ఎవడు * జ్ఞః * దీనియర్థపరిజ్ఞానముకలవాడై * పఠతి * పఠించుచున్నాడో * సః * వాడు * స్వాత్మని * తనయందే - జ్ఞానం - తత్వసాక్షాత్కారమును । జ్ఞేయంచ - తద్విషయమైనబ్రహ్మను - మనుష్యస్సన్ - మనుష్యదేహముకలవాడగుచునే - ఆప్నోతి - పొందుచున్నాడు ॥

శ్రీపరబ్రహ్మణేనమః.

శ్రీహరిస్తవముసమాప్తము.

అచ్చుకూర్పు యెడల సంభవించిన స్ఖాలిత్యములు.

పుట	పజి	అసాధువు	సాధువు	విశేషము
౧	౩	అర్ధ	అర్థ	అంతటని క్లైఅంగ దగు
..	౧౯	మతీమతీ	మతిమతి	--
౨	౪	ఇద్ధం	ఇత్థం	--
..	౧౫	ప్రసన్నం విబుద్ధం	ప్రసన్నం విబుద్ధం	--
..	౨౧	ఎతత్	ఏతత్	--
..	౨౨	వలెనేవే	వలెనే	--
౩	౨	సంత్తు	సంత	--
..	౧౨	డో	దూనో	--
..	౧౬	ఎవం	ఏవం	--
..	౨౩	కర్తృత్వనోక్తృత్వ	కర్తృత్వభోక్తృత్వ	--
..	౨౪	ధ్యాతత	ధ్వాంతత	--
౪	౧	శేషటువంటి	సెదు	--
..	౧	చేస్తూ	చేయుచు	--
..	౪	దుయం	దృశ్యం	--
..	౭	ఓంమితి	ఓమిత్రి	--
..	౮	ఆహ్వా	ఈహ్వా	--
..	౧౪	చ్చుతతత్వాః	చ్యుతతత్వా	--
..	౧౬	గురువువల్లను	గురువృత్తివల్లను	--

౪	౧౮	లబ్ధ	లబ్ధ	--
,,		మిక్కిలీ	మిక్కిలి	--
,,		చ్యతనా	చ్యుతనా	--
,,	౨౨	హంబ్రహ్మ	హంబ్రహ్మ	--
,,	౨౩	నట్టు	నట్టి	--
,,		బ్రహ్మైక్య	బ్రహ్మైక్యే	--
౫	౪	స్థ	స్థ	--
,,	౧౫	ప్రేకేప	ప్రేర	--
,,	౧౯	తంసార	తంసంసార	--
౮	౧౮	అథ	అథ	--
,,	౨౨	చేయున్నాడు	చేయుచున్నాడు	--
౯	౧౨	అధ	అర్థ	--
,,	౧౮	మిధ్యా	విధ్యా	--
౧౦	౧౩	బహుధా	బహుధా	--
౧౧	౧౫	ఏతాః	ఏతాః	--
౧౧	౧౬	పపశ్చ	పశ్చ	--
,,	౧౭	బ్రహ్మ	బ్రహ్మ	--
,,	౧౮	రలే	రంలే	--
,,	౧౮	యంజు	యజు	--
,,	౨౦	భగు	భృగు	--
--	౨౨	అఖి	అధి	--
౧౨	౬	చిత్స్వ। రూప వ్యాప్తుడై	చిత్స్వరూప వ్యాప్తుడై	

పుట	పఙ్క్తి	అసాధువు	సాధువు	విశేషము
౧౨	౭	ప్రసిద్థ	ప్రసిద్ధ	అంతటని క్లైబుంగ దగు
..	౧౪	మల	మ|ల	—
౧౪	౨	బ్రంహ్మ	బ్రహ్మ	—
	౧౫	త్వైక్వ	త్వా|ఐక్య	—
..	౧౬	ఎక	ఏక	—
౧౫	౨	దఃఘు	దు|ఘు	—
..	౧౧	దేహమ	దేహము	—
..	౧౩	పఃఛేద	పరిచ్ఛేద	—
౧౬	౪	యచ్ఛ	యచ్చ	—
..	౧౧	ప్రతివత్తి	ప్రతిపత్తి	—
..	౧౬	ఉపాథి	ఉపాధి	—
..	౨౦	జె	జే	—
౧౭	౧౧	శా	జ్ఞా	—
..	౧౨	ఎస్వయం	ఏస్వయం	—
..	౧౨	యెఋగ	మెఋగ	—
..	౨౩	శ్రీహరిని	ఏ శ్రీహరిని	—
౧౮	౧౨	దీనీ	దీని	—
..	౬	ఎపా	ఏపా	—

పుట	పంక్తి	అసాధువు	సాధువు	విశేషము
౧౮	౧౪	వ	వా	—
,,	౧౬	వాక్ర్చవ	వాక్ర్భవ	—
,,	౧౯	మనా	మునా	—
౧౯	౨౧	ఉద్గాల	ఉద్దాల	—
౧౯	౪	మనస్సు	మనస్సును	—
౨౦	౪	కంటే	కంటె	—
,,	౧౨	స్దూల	స్థూల	—
,,	౧౩	లబ్యో	లభ్యో	—
,,	౧౯	సిద్ధ	సిద్ధః	—
౨౧	౧౦	భభవతి	భవతి	—
౨౨	౩	మిడ్యాం	మీడ్యాం	—
౨౩	౧	ఇద్గం	ఇత్థం	—
,,	౪	భతి	భీతి	—
,,	౭	చీయ్యం	దీయం	—
,,	౧౧	స్తాన	స్థాన	—
,,	౮		యః।ఎవడు	—
		కొరకు	కొఱకు	
		నూరు	నూఱు	అంతట శకట రేఫముల
		మెరుపు	మెఱుపు	ని మెఱుంగునది
		వేరు	వేఱు	


10234